

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్ అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.


మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 134 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : ( 19 - 02 - 2023 ) | పేజీలు : 8


## చనిపోయిన బిడ్డను తరలించేందుకు అంబులెన్స్ అడిగితే ఇవ్వని పాషాణ ప్రభుత్వం

**న్యూస్ ( జనస్వరం )** : విశాఖపట్నం కె.జి.హెచ్.లో మృతి చెందిన నవజాత శిశువును స్వస్థలానికి చేర్చేందుకు అంబులెన్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడంతో- ఆ బిడ్డ తల్లితండ్రులు 120 కి.మీ. చిన్నపాటి ద్విచక్ర వాహనం మీద మృతదేహాన్ని తీసుకువెళ్లడం తీవ్ర ఆవేదన కలిగించిందని జనసేనాని పవన్ కళ్యాణ్ గారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ పాడేరు ప్రాంతం ముంచిగిపుట్టు మండలం కుమడ గ్రామానికి చెందిన మహేశ్వరి, కొండబాబు దంపతులు పుట్టెడు శోకాన్ని దిగమింగుకొని ఆ శిశువు మృతదేహాన్ని తీసుకువెళ్లారు. ఆ దంపతుల వేదన విన్న ఎవరికైనా గుండె కరుగుతుంది. పాషాణ ప్రభుత్వంలో మాత్రం స్పందన ఉండదు. కేజీహెచ్ లో గిరిజనులకు సాయపడేందుకు ఎస్టీ సెల్ ఉన్నా, ఆసుపత్రిలో ఉన్నతాధికారులు ఉన్నా పట్టించుకోకపోవడం అమానవీయం. ఆస్పత్రుల నిర్వహణ, ప్రజారోగ్యంపై పాలకులు ఎంత శ్రద్ధ చూపుతున్నారో అర్థం చేసుకోవచ్చు. బిడ్డ మృతదేహంతో 120కి.మీ. మోటార్ సైకిల్ మీద వెళ్ళిన ఆ గిరిజన దంపతులకు వైసీపీ సీఎం క్షమాపణలు చెప్పాలి. ఈ తరహా ఘటన మన రాష్ట్రంలో మొదటిది కాదు. కొద్ది నెలల కిందటే తిరుపతి రుయా ఆసుపత్రి నుంచి బిడ్డ మృతదేహాన్ని తరలించేందుకు ఓ తండ్రిపడ్డ ఆవేదనను రాష్ట్ర ప్రజలు మరచిపోలేదు. మచిలీపట్నం సముద్ర తీరంలో ఓ బాలుడు చనిపోతే ఆ బిడ్డ మృతదేహాన్ని బంధువులు బైక్ మీద తీసుకువెళ్లారు. ఆసుపత్రుల్లో ఉన్న మహాప్రస్థానం వాహనాల పథకం ఏమైంది? మహాప్రస్థానం వాహనాలే కాదు, అంబులెన్సుల నిర్వహణ కూడా సక్రమంగా ఉండటం లేదు. బెంజి సర్కిల్లో అంబులెన్సులు నిలబెట్టి డ్రోన్ విజువల్స్ తీసి జెండా ఊపితే ప్రయోజనం ఉండదు. వైద్య ఆరోగ్య శాఖకు రూ.14 వేల కోట్ల బడ్జెట్ ఇచ్చామని చెబితే సరిపోదు. ప్రజలకు సేవలు అందాలి. ఆసుపత్రుల్లో కనీస సదుపాయాలు కల్పించలేని పాలకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకొనేందుకే- విశాఖలో రాజధాని అభివృద్ధి చేస్తాం... అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామని మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారు.



## ఆపత్కాలంలో కార్యకర్తలకు అండగా నిలిచేందుకే క్రియాశీలక సభ్యత్వం




న్యూస్ ( జనస్వరం ) : కష్టంలో ఉన్న జన సైనికుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్న ధైర్యం నింపడమే క్రియాశీలక సభ్యత్వం లక్ష్యమని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. అనుకోని పరిస్థితుల్లో జనసేన కుటుంబ సభ్యుడిని కోల్పోయినప్పుడు పార్టీ నుంచి ఒక భరోసా ఆ కుటుంబాలకు అందచేయడం గర్వించదగిన అంశమన్నారు. గుంటూరు జిల్లా, పొన్నూరుకు చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు వల్లంశెట్టి సాయి భరత్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంతో ప్రాణాలు కోల్పోయారు. గుంటూరు జిల్లా పర్యటనలో భాగంగా గురువారం పొన్నూరులోని సాయిభరత్ కుటుంబ సభ్యులను మనోహర్ గారు పరామర్శించారు. అతని తల్లిదండ్రులు సూర్యకుమారి, వల్లంశెట్టి శ్రీధర్ లను ఓదార్చారు. జనసేన పార్టీ తరపున ఆ కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మీడియాతో మాట్లాడుతూ “పార్టీ కోసం తపించిన జనసైనికుడి ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధించే అంశమన్నారు.


అనాధ శవానికి అంత్యక్రియలు చేసిన జనసైనికులు 5

విజయనగరంలో పేదల గూళ్లపై సర్కారీ జులుం 6

రైతు సంక్షేమం పట్టని ప్రభుత్వం ఇది 7

జనసేన పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదు 8


## జనసేన పార్టీ నాయకులపై అట్రాసిటీ కేసు పెట్టడాన్ని ఖండిస్తున్నాం : జనసేన నాయకులు




**విజయనగరం ( జనస్వరం )** : బొగ్గుల దిబ్బ వద్ద నివాసముంటున్న నిరుపేదల ఇళ్ల తొలగింపును నిరసిస్తూ, బాధితుల తరుపున ప్రశ్నించినందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్విని పై అట్రాసిటీ కేసు నమోదు చేయడాన్ని జనసేన పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. వెంటనే ఆమెపై పెట్టిన కేసును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ ఇలా తప్పుడు కేసు పెట్టడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంస్కృతి రాజకీయాల్లో శ్రేయస్కరం కాదన్నారు. కేసులకు జనసేన పార్టీ, మా నాయకులు భయపడే ప్రసక్తే లేదన్నారు. న్యాయపరంగా కేసులను ఎదుర్కొంటామన్నారు. జనసేన పార్టీ ప్రజల పక్షాన పోరాడే ఏకైక పార్టీ అని తెలిపారు.

## ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఎదురొడ్డి నిలుస్తాం, గెలుస్తాం - కేతం రెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు ( జనస్వరం ) : జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం. ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ పవనన్న ప్రజాబాట కార్యక్రమం పట్ల నియోజకవర్గ ప్రజలు చూపుతున్న అపూర్వ ఆదరణ మరువలేనిదన్నారు. పవన్ కళ్యాణ్ గారి పట్ల ప్రజల ప్రేమకు, పవనన్న ప్రభుత్వం ఏర్పడాలనే ప్రజల ఆకాంక్షకు ఇది నిదర్శనం అని అన్నారు. రానున్న ఎన్నికలు ఎప్పుడు జరిగినా నెల్లూరు సిటీ నియోజకవర్గంలో గెలిచేది తామేనని, ఎవరెన్ని కుట్రలు పన్నినా, అడ్డంకులు సృష్టించినా ఎదురొడ్డి గెలుస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. పవనన్న ప్రజాబాట కార్యక్రమం 280 వ రోజుకి చేరుకుంది.




**రాజధానుల విషయంలో స్పష్టత లేక గందరగోళంలో వైకాపా మంత్రులు !**

# నిఘా, భద్రత....నిద్దురోతున్నాయా !!!

*** సీఎం నివాస ప్రాంతంలోనే దారుణాలు**
*** అప్రమత్తంగా లేని పోలీసు శాఖ**
*** చోద్యం చూస్తున్న వైసీపీ సర్కార్**

ఆంధ్రప్రదేశ్ లో శాంతి భద్రతలు క్షీణించాయి. సాక్షాత్తు సీఎం జగన్ నివాసానికి అతిదగ్గరలో జరిగిన దారుణమే దీనికి ఉదాహరణ. తాడేపల్లి పోలీస్ స్టేషన్ కి సమీపంలో, ఎన్టీఆర్ కట్ట వద్ద ఉన్న ఇంట్లో ఒక దళిత బాలికను పాత నేరగాడు నరికి చంపాడు. అదే రోజు కొన్ని గంటల ముందు కూడా అదే గంజాయి మత్తులో ఆమె మీద అత్యాచారానికి యత్నించాడు. విధివంచితురాలు, అంధురాలైన ఆ అమ్మాయి ఎదురుతిరగడంతో లోకముడిచాడు. తిరిగి వెళ్తూ అదే వీధిలోని మరో బాలికతోనూ హీనంగా ప్రవర్తించాడు. తర్వాత దళితురాలి కుటుంబీకులు నిలదీయడంతో పగ పెంచుకున్నాడు. రాత్రి వేళ మళ్లీ అదే ఇంట్లోకి చొరబడి హత్యకు పాల్పడ్డాడంటే... అంతకు మించిన ఘోరం, నేరం ఇంకేముంటుంది? అదీకాక - ముఖ్యమంత్రి ఇంటి పరిసరాల్లోనే మత్తుపదార్థాల బెడద తాండవిస్తోంది. వాటికి బానిసలైన వాళ్లు ఏకంగా కత్తితోనే ఇళ్లలోకి దూరుతున్నారంటే- ఏది శాంతి? ఇంకెక్కడి భద్రత?

*** అంతా చేతకానితనం**

ఇదే ఉదంతంలో పలు కోణాలున్నాయి. నిందితుడిది మొదటినుంచీ నేరచరిత్ర. ఎన్నో ఫిర్యాదులున్నా, పోలీసులు కళ్లు, చెవులూ మూసుకున్నారు. పోలీస్ హెడ్ కానిస్టేబుల్ నే గొడ్డలితో చంపబోయిన 'ఘనుడు' అతడు! మూడేళ్లనాడే కేసు నమోదైనా చర్యలు శూన్యం. మాదకద్రవ్యాలతో రెచ్చిపోవటం, మహిళలతో అసభ్యంగా వ్యవహరించడం అలవాటుగా మారింది. పరిసర ప్రజలు మొత్తుకుంటున్నా, పోలీసులు ఇంకా నిద్రమత్తులోనే జోగుతున్నారు. ఈలోగా హత్య జరిగిపోయింది. అమాయకురాలి ప్రాణం గాలిలో కలిసిపోయింది. అయినా మరునాడు ఉదయం వరకు కేసు నమోదు జరగలేదు. పోలీసుల గస్తీ ఏమిటో, నిఘా ఏ మేరకు ఉందో స్పష్టంగా తెలిసిపోతూనే ఉంది. అక్షరాలా ఇది భద్రతా వైఫల్యం, పోలీసుల చేతకానితనం. పాలకుల బాధ్యతా రాహిత్యం. ప్రజల ప్రాణాలు గాలిలో దీపాల్లా మారాయనేందుకు ఇదే నిదర్శనం!



*** ఆది నుంచీ అంతే....**

జగన్ సీఎం అయినప్పటి నుంచి శాంతిభద్రతలు కనుమరుగవుతున్నాయి. ఆయన నివాస ప్రాంతంలోనే, కృష్ణా నదీతీరంలో ఓ దళిత యువతిపైన ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి తెగబడ్డారు. ఇది 2021 నాటి మాట. నిందితుల్లో ఒకడు ఇప్పటికీ పరారీలోనే ఉన్నాడు. ఆనాటి సంఘటనకు కూడా గంజాయి మత్తు నేరగాళ్లే కారణం. అరాచక, ఆటవిక పాలన దుష్ఫలితమిది. గూండాలమీద ఉక్కపాదం మోపాల్సిన పోలీసు యంత్రాంగం చోద్యం చూస్తోంది. జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ అన్నట్లు తాడేపల్లి ప్రాంతం సంఘ వ్యతిరేక శక్తుల అడ్డగా మారింది. తన ఇంటి పరిసరాల్లోనే దారుణాలు జరిగిపోతుంటే, ముఖ్యమంత్రి ఏం చేస్తున్నట్లు? పరిస్థితిని అదుపుచేయలేని పాలకుడు కోటలోఉన్నా, పేటలో ఉన్నా ఒకటే. హత్యాచారాలు సాగిపోతున్నా, రాష్ట్ర ప్రభుత్వంలో ఉలుకూపలుకూ లేదు. మహిళల మాన ధన ప్రాణాల్ని కాపాడాల్సిన మహిళా కమిషన్ పని తీరు సరేసరి... అంటూ శ్రీ పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు పరిస్థితికి అద్దం పడుతున్నాయి. తాడేపల్లిలో జరిగిన దారుణాన్ని పరిశీలించేందుకు వెళ్లిన మహిళా కమిషన్ అధ్యక్షురాలు వాసిరెడ్డి పద్మకు తీవ్ర నిరసన సెగ తగిలింది. గంజాయి నేరగాళ్లు, రౌడీషీటర్లు రెచ్చిపోతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని విపక్షాలు నిలదీయటం ఉద్రిక్తతకు దారితీసింది. వీటన్నింటికీ సమాధానాలు చెప్పాల్సింది పాలకపక్షమే.

# ఎడిటోరియల్

*** మాటలెక్కువ.... చేతలు తక్కువ**

ప్రతిపక్ష నాయకుడిగా ఉండగా, శాంతిభద్రతల పరిరక్షణ గురించి జగన్ ఎన్నో మాటలు చెప్పారు. రాష్ట్రంలో పరిస్థితి అదుపు తప్పిందని, గవర్నర్ జోక్యం చేసుకోవాలని కోరుతూ 2019 ఏప్రిల్ నెలలో వినతిపత్రం సమర్పించారు కూడా. అప్పట్లో- 'ముఖ్యమంత్రి కాదు, ముఖ్య కంత్రి' అంటూ తీవ్ర వ్యాఖ్యలూ చేశారు. సీఎం అయ్యాక ' శాంతిభద్రతల విషయంలో తగ్గేది లేదు' అంటూ 2021అక్టోబరులో జగన్ గంభీర ప్రకటన చేశారు. తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడుతూ, మహిళల రక్షణకు పెద్దపీట వేస్తామన్నారు. బాధిత వనితలెవరైనా ఎప్పుడైనా ఏ సమయంలోనైనా పోలీసుల సాయం కోరవచ్చని హామీ ఇచ్చారు. అంతేకాక, రాష్ట్రాన్ని మాదక పదార్థ రహితంగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడతామన్నారు. ఈ రెండూ లోపించాయని 'అంధురాలపై కత్తి వేటు' సంఘటన స్పష్టం చేస్తోంది. ఆమె ప్రాణం పోయిన తర్వాతే, వివరాల్ని తల్లితండ్రుల నుంచి సేకరించారు పోలీసులు. అదే నిందితుడు గతంలో ఎన్ని అరాచకాలకు పాల్పడినా పట్టించుకోలేదు. అప్పట్లోనే రంగంలోకి దిగి పోలీసు తడాఖా చూపించి ఉంటే, ఇప్పుడు ఇంత ఘోరం జరిగి ఉండేది కాదు. ముఖ్యమంత్రి నివాస ప్రదేశం హైసెక్యూరిటీ జోన్ గా ఉంటుంది. మరి ఆ ప్రాంతంలోనే గంజాయి, ఇతర మత్తుపదార్థాల క్రయవిక్రయాలు, వినియోగం శాంతిభద్రతల దుస్థితిని తేటతెల్లం చేస్తున్నాయి.

*** ఈ ప్రశ్నకు బదులేదీ?**

వనితల సంరక్షణకి ఉద్దేశించిన 'దిశ' గస్తీ వాహనాన్ని గతేడాది మార్చిలో ఏపీ సీఎం ప్రారంభించారు. మహిళల భద్రతకి తన ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని వాగ్దానం చేశారు. వారికి ఎటువంటి అన్యాయం జరిగినా ఊరుకునేది లేదన్నారు. మరి ఒక బాలిక, అందులోనూ దళితురాలు, చూపుకొరవడిన అమ్మాయిపై జరిగిన దారుణానికి ఈ ప్రభుత్వం ఏమని బదులిస్తుంది? ముఖ్యమంత్రి నివాసానికి కూతవేటు దూరంలోనే 'కత్తితో నరికివేత ' అంటే - రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏమైనట్లు! దీనికి ప్రభుత్వమే సమాధానం చెప్పాలి.

# అంకెల గారడీ! మాటల బురిడీ!!

నిరుపేదలకు పంపిణీ చేసిన స్థలాలకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటన అలాంటిదే. ఆ ప్రకటనలో వాస్తవాలను నిగ్గుదీసి పరిశీలిస్తే ఎంత నిస్సిగ్గుగా, నిర్లజ్జగా అబద్ధపు ప్రచారం చేసుకుంటున్నారో అర్థమవుతుందని పరిశీలకులు విస్తుపోతున్నారు. పైగా ముఖ్యమంత్రి ప్రకటన చేసినప్పుడు అధికార వైకాపా పార్టీ ఎమ్మెల్యేలు బల్లలు చరుస్తూ అభినందనలు కురిపించారు. ప్రశంసలతో ముంచెత్తారు.
ఇంతకీ ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ఏంటంటే... రాష్ట్రంలో తమ ప్రభుత్వం హయాంలో ఇంతవరకు 30, 29, 171 మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారనేదే. కానీ అసలు లెక్కల్లోకి వెళితే ఆ సంఖ్య ఎంతో తెలుసా? కేవలం 14,52,160 మాత్రమే. అంటే సగానికి సగం ఎక్కువ చేసి అంకెలు ప్రకటించారంటే... మసి పూసి మారేడు కాయ చేయడం తప్ప మరేమిటి?
తప్పుడుప్రచారంచేసుకోవడంతప్పమరేమిటి?ఈఅంకెలేంటో,వాస్తవాలేంటో తెలియాలంటే ఇళ్ల స్థలాల పంపిణీ ప్రహసనం ఎలా సాగిందో పరిశీలించాలి.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనుకోవడం మంచిదే. అయితే అందుకు సంబంధించిన ప్రక్రియ అంతా పారదర్శకంగా జరగాలి. లబ్దిదారుల గుర్తింపు దగ్గర నుంచి, వేర్వేరు ప్రాంతాల్లో స్థలాల సేకరణ దగ్గర నుంచి, పట్టాలు జారీ చేయడం నుంచి, వాటిని పంపిణీ చేయడం వరకు అంతా పక్కాగా, నిజాయితీగా జరగాలి. కానీ జగన్ ప్రభుత్వం హయాంలో ప్రకటనలు, ప్రచారాల హోరే తప్ప ఈ ప్రక్రియలో ఏదీ సక్రమంగా జరగలేదనే విషయం అడుగడుగునా బయట పడుతూనే ఉంది. ఉదాహరణకు ఏ రాష్ట్రంలోనైనా పేదలు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని వాటిలో నివాసాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతూ ఉంటుంది. వారి స్థితిగతులను పరిశీలించిన ప్రభుత్వాలు ఆయా స్థలాలను పరిశీలించి, అక్కడి పేదల స్థితిగతులను అంచనా వేసి ఆయా స్థలాలను క్రమబద్ధీకరణ చేస్తుంటారు. నిజానికి ఇది నిరంతర ప్రక్రియ. అయితే అలా ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరణ చేయించుకున్న వారి జాబితాలను కూడా జగన్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలను పొందిన పేదల జాబితాలో కలిపేసింది. అలాగే ప్రభుత్వాలు వేర్వేరు పథకాల ద్వారా ఇళ్లను, స్థలాలను కేటాయించడం కూడా జరుగుతూ ఉంటుంది. అలాంటి పథకాల లబ్దిదారులను కూడా ప్రభుత్వం ఇందులోనే కలిపేసింది. ఇంకా విచిత్రం ఏమిటంటే కొన్ని చోట్ల ఇవ్వడానికి భూములు లేకున్నా ఆయా ప్రాంతాల్లో గుర్తించిన లబ్దిదారుల పేర్లను కూడా ఈ జాబితాలోనే కలిపేశారు. ఇంకా దారుణం చెప్పాలంటే మరణించిన వారి పేర్లు, తమకు పట్టాలు వద్దన్న వారి పేర్లు కూడా కలిపేశారు. అలాగే చాలా చోట్ల హడావుడిగా సభలు నిర్వహించి పట్టాల పంపిణీ అయితే చేశారు కానీ, వారికి ఆయా స్థలాలను అప్పగించనే లేదు. అంటే రాజకీయ ప్రచారం కోసం జరిగిన హంగామా అన్నమాట. అలా స్థలాలు ఎక్కడో తెలియకుండానే కేవలం పట్టాలు అందుకున్న వారి పేర్లను కూడా కలిపేశారు.

వైకాపా అధికారంలోకి వస్తే 25 లక్షల మంది పేదలకు ఇంటి స్థలాలు ఇస్తామని ఎన్నికలకు ముందు ఊదరగొట్టారు. జగన్ సర్కారు అధికారంలోకి రాగానే అందుకు సంబంధించిన ప్రక్రియ కూడా మొదలైంది. లబ్దిదారులను ఆహ్వానించడంతో ఏకంగా 42 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికీ స్థలాలు ఇవ్వాలంటే కనీసం 70 వేల ఎకరాల భూమి అవసరమవుతుందని తేలింది. అంత భూమి ప్రభుత్వం దగ్గర లేకపోవడంతో రకరకాల నిబంధనలు, షరతుల పేరిట వచ్చిన దరఖాస్తులను వడబోస్తే ఆ సంఖ్య 30,29,171గా తేలింది. వీరికి దాదాపు 50,782 ఎకరాలు అవసరమవుతాయని తేల్చారు. ఇందుకోసం 25,433 ఎకరాల ప్రభుత్వ భూమిని, మరో 25,359 ఎకరాల ప్రైవేటు భూమిని సేకరించాలని నిర్ణయించారు. ఈ భూముల సేకరణకు దాదాపు 16,500 కోట్ల రూపాయలు ఖర్చువుతుందని అంచనాలు కూడా సిద్ధం చేశారు. ఇంతవరకు బాగానే జరిగినా ఇక్కడే అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయి. ఎకరం లక్ష రూపాయల ధర కూడా పలకని భూములను పది లక్షలు అంతకు పైగా ధర చెల్లించి కొనుగోలు చేశారు. అంటే అసలు ధర కన్నా దాదాపు పది రెట్లు అధికంగా ప్రజా ధనాన్ని వెచ్చించారన్నమాట. ఇలా స్థల సేకరణలో సొంత పార్టీ నాయకులే లబ్ధిపొందారనే ఆరోపణలు సర్వత్రా వినిపించాయి. అంటే పేదల పేరు చెప్పి స్థలాలు సేకరించడంలోనే కోట్లాది రూపాయల సొమ్ము చేతులు మారిందన్నమాట. స్థలాల పంపిణీ కోసం సిద్ధం చేసిన ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల విలువ రూ. 26 వేల కోట్లకు పైగా ఉంటుదని అప్పట్లో ఘనంగా ప్రకటించి ప్రచారం చేసుకున్నారు కూడా. మొత్తానికి 2020లో ఇళ్ల స్థలాల పంపిణీని సర్కారు అట్టహాసంగా ప్రారంభించింది. అలా స్థలాలు అందుకున్న వారి సంఖ్య నికరంగా చూస్తే 14,52,160 మాత్రమే. మరి అంతకు రెట్టింపుగా అసెంబ్లీ ప్రకటన ఎందుకు జరిగిందో చూద్దాం. 2019కి ముందు, ఆ తర్వాత ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని వాటిని క్రమబద్దీకరణ చేసుకునేందుకు 4,63,000 మంది దరఖాస్తు చేసుకున్నారు. అలాగే 2.75 లక్షల టిడ్కో గృహాల లబ్దిదారులను కూడా కలిపేశారు. ఇక ఇళ్ల స్థలాలు వద్దంటూ 42 వేల మంది తిరస్కరించినప్పటికీ వారి పేర్లను తొలగించలేదు. లబ్దిదారులుగా ఎంపికై పట్టాలు తీసుకోకుండానే మరణించిన దాదాపు 25,097 మంది పేర్లను కూడా తొలగించలేదు. ఇక లబ్దిదారులుగా ఎంపికైనప్పటికీ ఇంకా పట్టాలు పొందని వారు 4,43,143 మంది ఉన్నారు. అలాగే పట్టాలు ఇచ్చినా స్థలాల పొజిషన్ ఇవ్వడానికి భూమి లేని వారు 1,19,634 మంది ఉన్నారు. పట్టాలు తీసుకున్నా ఇంకా తమ స్థలం ఎక్కడుందో తేలని వారు ఇంకో 47,422 మంది ఉన్నారు. కోర్టు కేసుల్లో ఇరుక్కున్న భూమికి సంబంధించిన లబ్దిదారులు మరో 1,61,715 మంది ఉన్నారు. ఇలా వీరందరినీ తొలగించి చూస్తే వాస్తవానికి స్థలాలు పొందిన వారి సంఖ్య కేవలం 14,52,160 మంది మాత్రమే అని తేలుతోంది. వాస్తవాలు ఇలా ఉండగా... కేవలం ప్రచారం కోసం, ప్రజలను మభ్యపెట్టడం కోసం, ఎన్నికల ముందు ఘనంగా ప్రకటించుకోవడం కోసం ముఖ్యమంత్రి జగన్ అసెంబ్లీలో ఏకంగా 30,29,171 మందికి స్థలాలు ఇచ్చామంటూ చాటుకోవడం ఎంత వరకు సమంజసమని పరిశీలకులు, ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తున్నారు. అంకెల గారడీతో, మాటల బురిడీతో కాలక్షేపం చేసే వైకాపా ప్రభుత్వం దగ్గర ఈ ప్రశ్నకు సమాధానం లేదు!

# జిందాల్ వాళ్ళతో జగన్ రెడ్డి రహస్య ఒప్పందం ఏంటి?



**విజయవాడ, (జనస్వరం) :** రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం భయంకరమైన పాలనను, తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించిందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరు వస్తారు అన్నారు. ఏపీలో పెట్టుబడుల గురించి చెప్పాల్సిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కోడి పెట్టల గురించి, కోడి గుడ్ల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి పరిస్థితుల మధ్య మూడు రోజుల పెట్టుబడుల సదస్సు.. అద్భుతంగా ఉద్యోగాలు వస్తాయంటూ మరోసారి యువతను మభ్యపెట్టే కార్యక్రమం చేస్తోందన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కేబినెట్ భేటీలో కడప స్టీల్ ప్లాంట్ ప్రస్తావన ఎందుకు లేదో చెప్పాలన్నారు. మంత్రివర్గ సమావేశం తర్వాత రామాయంపట్నం పోర్టులో జిందాల్ సంస్థకి రెండు కమర్షియల్ బెర్తులు ఇస్తున్నట్టు ఎందుకు చెప్పలేదో సమాధానం చెప్పాలన్నారు. రామాయంపట్నం, కావలిల్లో ఆ సంస్థకు ఎందు భూములు కేటాయించారు? దీని వెనుక ఏం జరిగింది? ముఖ్యమంత్రికి జిందాల్ సంస్థతో ఉన్న ఒప్పందం ఏంటో వెల్లడించాలని డిమాండ్ చేశారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని ఓ ఫంక్షన్ హాల్లో పార్టీ మూడో విడత క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ జగన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధికి దూరం చేశారు. వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసేశారు. చట్ట ప్రకారం చేయవలసిన కార్యక్రమాలను దారి మళ్లించి ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టారు. అమరావతి రాజధాని వ్యవహారంలో తీసుకోవాల్సిన బాధ్యతను విస్మరించారు. రైతాంగాన్ని అవమానపర్చారు. అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లకుండా ఒక తరానికి ఉపయోగపడాల్సిన కార్యక్రమాన్ని చేతులారా చంపేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా కంపెనీలు వస్తాయి. ఉద్యోగాలు వచ్చేస్తున్నాయని మూడు రోజుల సదస్సు పేరుతో కోట్లాది రూపాయల ప్రజల సొమ్ము దుర్వినియోగం చేయడానికి సిద్ధమయ్యారు.

• కోళ్ల గురించి కాదు సాఫ్ట్ వేర్ సంస్థల గురించి చెప్పండి :

ఈ రోజు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నా.. విశాఖలో పెట్టుబడులు తీసుకువస్తామని చెబుతున్నా ఈ ప్రభుత్వం అక్కడ ఉన్న మౌలిక వసుతుల్ని ఎందుకు వినియోగించుకోవడం లేదు. రెండు లక్షల చదరపు అడుగుల స్థలం ఉంటే ఎందుకు ఆ భవనాలు ఉపయోగించుకోవడం లేదు? మీరు యువతను, మహిళలను ఎందుకు మోసం చేస్తున్నారు? ఆగస్ట్ లో ఇన్ఫోసిస్ వచ్చేస్తుంది.వేల ఉద్యోగాలు వచ్చేస్తున్నాయని చెప్పారు. ఎందుకు ఇన్ఫోసిస్ ఇప్పటికీ ప్రారంభించలేదు. కోడి పెట్టల గురించి మాట్లాడే మంత్రి విశాఖలో ఎందుకు సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు ఇవ్వలేకపోతున్నారో చెప్పాలి. ఎందుకు కంపెనీలు తరలిపోతున్నాయి. గతంలో హైదరాబాద్ లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న చాలా కంపెనీలు విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపాయి. ఇప్పుడు ఆ కంపెనీలు ఎందుకు రాలేదు. కేవలం జగన్ రెడ్డి పరిపాలన వల్లనే రాష్ట్రం అప్పుల్లో పడిపోయింది. భయంకరమైన రాజకీయ పరిస్థితులు చూసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరైనా ముందుకు వస్తారా?

• పెట్టుబడిదారులకు ఏం చెప్పదలుచుకున్నారు?

రాయలసీమలో ఎనర్జీ సెక్టార్ లో పెట్టుబడులు పెట్టడానికి బెంగళూరు నుంచి ఇటీవల ఓ ప్రతినిధుల బృందం వస్తే రోడ్లు మొత్తం మూసివేసి, సెక్షన్ 144 అమలు చేసి.. సామాన్యులు ఎవరూ రోడ్ల మీద నిలబడకుండా పోలీస్ కాన్వాయ్ లో తీసుకువెళ్లి స్థలాలు చూపించారు. ఇలాంటి చర్యల ద్వారా ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఎలాంటి భరోసా, ఏ సందేశం ఇస్తుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని చెబుతున్నారా? రాష్ట్రంలో మీ ప్రజల్ని మీరు నమ్మలేకపోతున్నారు. రోడ్ల మీద ప్రజలు నిలబడకుండా చేసి సంస్థల ప్రతినిధుల్ని తీసుకువెళ్తే పెట్టుబడిదారులు ఎందుకు వస్తారు? రాష్ట్రంలో భయంకరమైన వాతావరణం, ఆర్థిక, రాజకీయ సంక్షోభం సృష్టించింది జగన్ రెడ్డి ప్రభుత్వం. ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉంది. అందులో భాగంగానే ఈ రోజు విజయవాడలో పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాం. ప్రతి ఇంటికి జనసేన పార్టీ సిద్ధాంతాలను తీసుకువెళ్లే కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ప్రతి ఒక్కరినీ పార్టీలోకి ఆహ్వానిస్తూ ముందుకు వెళ్తాం రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా శ్రేయస్సుకి జనసేన పార్టీ కట్టుబడి ఉంటుంది" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, సంయుక్త కార్యదర్శి పోతిరెడ్డి అనిత, వీర మహిళ ప్రాంతీయ కమిటీ సభ్యులు రావి సౌజన్య, మల్లెపు విజయలక్ష్మి, ఉమ్మడి కృష్ణా జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు పి.ఆర్.కె. కిరణ్, పార్టీ నాయకులు బొలిశెట్టి వంశీ, వెన్నా శివశంకర్, సోమనాధం తదితరులు పాల్గొన్నారు.

## ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణ పనులు తక్షణం ఆపాలి : జనసేన నాయకులు రామ శ్రీనివాస్

రాయచోటి, (జనస్వరం): అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో భారతకమ్యూనిస్టు వారు ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో జనసేనపార్టీ నేత రామ శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణ పనులు తక్షణం ఆపాలని లేనిచో రాయలసీమ వ్యాప్తంగా రైతులు మరియు ప్రజా తిరుగుబాటును ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. రైతు సంఘం నేతలు, అఖిలపక్ష పార్టీ నాయకులు అందరూ కలిసి ఎగువ భద్ర ప్రాజెక్ట్ నిర్మాణ పనులు వెంటనే నిలిపి వేయాలని స్పష్టం చేశారు. అప్పర్ భద్ర ప్రాజెక్ట్ తో రాయలసీమ-ఎడారే అనే అంశంపై అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద జరిగిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంకు పలువురు నేతలు కేంద్రం వైఖరిని, రాష్ట్ర ప్రభుత్వ అలసత్వాన్ని దుయ్యబట్టారు. రాయలసీమ ప్రాజెక్టుల పట్ల మొదటి నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిన్న చూపేనని పేర్కొన్నారు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే నేడు ఈ దుస్థితి తలెత్తే పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన పోలవరం జాతీయ ప్రాజెక్టుకు ప్రతి సంవత్సరం అర కొరా నిధులు విదిలిస్తూ మరోవైపు ప్రక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో₹5300 కోట్లు కేటాయించి జాతీయ ప్రాజెక్టుగా పేర్కొనడం దుర్మార్గమన్నారు. కేంద్ర జలవనరుల సంఘం, న్యాయపరమైన అనుమతులు లేకున్నా, కేంద్రం ఏకపక్షంగా జాతీయ ప్రాజెక్టుగా పేర్కొనడం కర్ణాటకలో బిజెపి గెలుపొందాలని కుట్రలో భాగమేనని ధ్వజమెత్తారు.అప్పర్ భద్ర ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమతో సహా నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు నీటి ఎద్దడి ఏర్పడుతుందని, రాయలసీమ పూర్తి ఎడారిగా మారుతుందని అన్నారు. రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు సైతం 75% పక్కదారి పడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నేతలు, రైతు సంఘాలు, రైతులు, ప్రజాసంఘాలు నాయకులు, మహిళా సంఘం నాయకురాలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# నారీస్వరం

## ప్రజాస్వామ్యం - యువత - రాజకీయాలు




ప్రజాస్వామిక వ్యవస్థలో రాజకీయ పార్టీలు ప్రముఖ పాత్ర పోషిస్తుంటాయి. ఒక్కో రాజకీయ పార్టీకి కొన్ని సిద్ధాంతాలు ఉంటాయి. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధి కొరకు తమ జెండా, అజెండాలతో ఎన్నికల బరిలో నిలబడి గెలిచి రాష్ట్రాభివృద్ధికి రథసారధులుగా ప్రగతి పథంలో నడిపించే వారధులుగా ఉండాలి. కానీ నేటి రాజకీయాల్లో అవే కొదువ. వారసత్వ రాజకీయాలు, ప్రలోభ రాజకీయాలకు ధీటుగా సామాన్యులు రాజకీయాలు చేసేలా కొత్త శకానికి నాంది పలికింది 'జనసేన పార్టీ'. రాజకీయ పార్టీ మనుగడ సాగించాలంటే ప్రజల ఆదరణతో పాటు చిత్త శుద్ధితో పార్టీ అభివృద్ధికి పాటుపడే పార్టీ కార్యకర్తలు ఉండటం ముఖ్యం. జనసేన పార్టీకి ముఖ్య బలం నిస్వార్ధ కార్యకర్తలు ఉండటం. సాధారణంగా రాజకీయాల్లో పేరు ప్రఖ్యాతులు, అర్ధ బలం, అంగ బలం ఉన్నవాళ్లే అధికం. జనసేన విషయానికి వస్తే పార్టీ అధినేత, సినీ రంగాన పేరున్న కథానాయకుడు అవడం ఇతర ఏ రాజకీయ పార్టీకి లేని అదనపు అర్హత కోట్ల మందికి అభిమాన పాత్రుడు అవడం ఒక విధంగా ప్లస్ ఒక విధంగా మైనస్. చాలా మంది నేటికి రాజకీయాన్ని వేరుగా, అభిమానాన్ని వేరుగా చూడకపోవటం ఒకింత బాధ కలిగించే విషయం. సినిమా రంగానికి చెందిన ప్రముఖ కథానాయకుడిగా ఆయన మీద అపారమైన ప్రేమను చూపించగలిగే అభిమానం పదిలం. కానీ ఆయనకు వ్యవస్థల పట్ల ఉన్న సామాజిక స్పృహ, ఆలోచనలు, ఆశయాలు వీటిని గుర్తించలేని గుడ్డితనం మీద దురభిమానాల పొరలు కమ్ముకొని ఉన్నాయి.


పార్టీ ఆవిర్భావం నుండి ఏ కార్యక్రమం తలపెట్టినా అది జనం కోసం, సమస్యల కోసం పోరాటమే. ఎన్నికల్లో ఓడినా ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటూ జనం గుండెల్లో స్థానం ఏర్పరుచుకోవటం అంత సులువు కాలేదు. ఒక్కో ఇటుక పేర్చి ఇల్లు కట్టుకున్నట్లు ఒక్కో పోరాటం ఒక్కో సమస్యను జనం దృష్టితో చూసి అదే దృక్పథంతో పోరాడుతుంది అనే నమ్మకం మెల్లిగా సాధించింది. స్థానం లేదు అనుకొనే స్థితి నుంచి స్థిరంగా నిలకడగా జనం గుండెల్లో స్థానం ఏర్పరుచుకుంది. ఉడుకు నెత్తురు పారే యువత ఉక్కు సంకల్పంలా తోడయ్యారు. జనానికి కష్టం వస్తే జనసేవ అంటూ సాయం చేశారు. అధినేత నడుస్తున్న దారిని విశాలం చేస్తూ నడక సాగిస్తున్నారు. సమస్యలపై ప్రశ్నిస్తున్నారు పోరాటం చేస్తున్నారు. మార్పు రావాలని అధినేత కోరుకుంటే తొలి అడుగులు వేసి సినిమాలను వినోదంగానే చూస్తూ రాజకీయం చేసే యువ జనసైనికులుగా, వీర మహిళలుగా సమస్యలపై ప్రశ్నిస్తున్నారు పోరాటం చేస్తున్నారు. ఈ తరంలో రాజకీయాధికారం సామాన్యులదే అనే దిశగా ప్రయాణం చేస్తున్నారు. 2018 నాటి ప్రజాపోరాటయాత్ర నుండి నేటి కౌలు రైతు భరోసా యాత్ర వరకూ జనసేన ఎపుడూ ప్రజాపక్షమే అని ఋజువు చేస్తున్నది.

లక్ష్యం ఉంటేనే గమ్యం చేరుకోగలం. గమ్యం చేరాలి అంటే చేయి చేయి కలపాలి సంకల్పానికి ఊపిరి పోయాలి. అడుగులన్నీ కలిస్తేనే దూరాన్ని దాటగలం. అభిమానం అడ్డుగోడగా మారి ఆశయాన్ని అడుగు వేయనీయకుండా అడ్డుపడకూడదు. అవరోధాలను దాటుకుంటూ గెలుపు వైపు మన ప్రయాణం సాగాలి.

**- టీమ్ నారీస్వరం**

## గ్లోబల్ ఎన్ఆర్ఐ జనసేన వింగ్ – జనసైనికులతో చేగొండి హరి రామ జోగయ్య గారు జూమ్ కాల్ సమావేశం

**న్యూస్ ( జనస్వరం )** : కాపు సంక్షేమ సేన అధ్యక్షులు చేగొండి హరి రామ జోగయ్య గారు గ్లోబల్ ఎన్ఆర్ఐ జనసేన వింగ్ – జనసైనికులతో జూమ్ కాల్ సమావేశంలో ప్రత్యేకంగా మాట్లాడారు. హరి రామ జోగయ్య గారు జిల్లా పరిషత్ చైర్మెన్ గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 3 సార్లు ఎమ్మెల్యేగా, 1 సారి ఎంపీగా, వివిధ పర్యాయాలుగా మంత్రిగా కూడా పని చేశారు. రాజకీయ అపర మేధావి, రాజకీయ ఉద్దండుడు అయిన హరి రామ జోగయ్య గారు రెండు తరాల రాజకీయ నాయకులకు వారధిగా నిలుస్తున్నారు. 90 ఏళ్ల వయసులో జనసేన పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ, పవన్ కళ్యాణ్ గారిని సీయం గా చూడాలన్న తపనతో రాజకీయంగా చురుగ్గా పాల్గొంటున్నారు. ఆయన మాట్లాడుతూ చాలా ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్ అధికార ఆధిపత్య ధోరణి కేవలం రెండు కులాల మధ్య మాత్రమే ఉండటం వల్ల రాజకీయ సంక్షోభం, రాష్ట్ర అభివృద్ధి ఆగిపోయిందని చెప్పుకోవచ్చు. ఆ రెండు కులాలు కేవలం 10% మించి ఉండదు. మిగతా కులాలకు అధికారం దక్కకపోవడం వలన రాజకీయ స్తబ్ధత ఏర్పడింది. ఫలితంగా రాష్ట్ర అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉండిపోయింది. ఎస్సి, ఎస్టి, బిసి, ఇతర కులాల వారు యాచించే స్థానం నుండి శాసించే స్థాయికి ఎదగాలి. అపుడే రాష్ట్రంలో నూతన అధ్యాయం ప్రారంభం అవుతుంది. ఈ కులాల నుండి నీతి, నిజాయితీ, ప్రజల అభిమానం ఉన్న నాయకుడు ఉంటే అధికారం చేపట్టడం సులభం అవుతుంది. గతంలో చిరంజీవి గారు ప్రజారాజ్యం పార్టీ పెట్టినపుడు నేను ఎంపీగా రాజీనామా చేసి ప్రజారాజ్యం పార్టీ కోసం పని చేశాము. ఆరోజు ఎస్సి, ఎస్టి, బిసి, కాపులు చిరంజీవికి మద్దతు ఇచ్చి ఉంటే పార్టీ అధికారంలోకి వచ్చేది. దురదృష్టావశాత్తు



ఆయన సీయం కాలేకపోయారు. అందుకు అనేక కారణాలు ఉన్నాయి. ఆ తర్వాత కళ్యాణ్ గారు జనసేన పార్టీ పెట్టారు. నా ఆశయాలకు, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు, జనసేనపార్టీ సిద్ధాంతాలు దగ్గరగా ఉండటంతో మద్దతు ఇచ్చాను. పవన్ కళ్యాణ్ గారు వారాహి యాత్ర తొందరగా ప్రారంభిస్తే బాగుంటుంది. తద్వారా ప్రజల్లో జనసేనపార్టీని మరింత బలంగా తీసుకెళ్లవచ్చు. జనసేన మ్యానిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాల్సిన అవసరం జనసేన నాయకుల మీద, పార్టీ కార్యకర్తల మీద ఉంది. జనసేన ప్రభుత్వం వస్తే సామాన్యుడికి ఎలాంటి పరిపాలన అందించగలుగుతుందో క్లుప్తంగా వివరించాలి. జనసేనపార్టీ మీద సామాన్య ఓటరుకి నమ్మకం, నిజాయితీ కల్పించాలి. జనసేనపార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమంతో పాటుగా అభివృద్ధి కూడా చేస్తుంది. జనసేనపార్టీ కేవలం ఏ ఒక్క కులానికో సంబంధించింది కాదు. అన్నీ కులాలకు సంబంధించిన పార్టీ. అందరం ఏకం అయితేనే పార్టీ అధికారంలోకి వస్తుంది. అందరం ఆ విధంగా కష్టపడి జనసేనపార్టీని అధికారంలోకి తీసుకువద్దాం, పవన్ కళ్యాణ్ గారిని సీయం చేద్దామని అన్నారు. ఇపుడు ఉన్న ప్రభుత్వం సంక్షేమం అంటూ లక్షల కోట్లు అప్పులు చేస్తూ, అభివృద్ధిని గాలికి వదిలేసింది. జగన్ ప్రభుత్వ సొమ్ముతో 3 కోట్ల మంది ఓటర్లను కొనేస్తున్నాడు. అలాంటి వారితో యుద్ధం చేయాలంటే ఆచితూచి పొత్తు నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఏది ఏమైనా పొత్తు నిర్ణయాలు జనసేనానికి వదిలేద్దాం. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా ఆయన అడుగుజాడల్లో నడిచి పార్టీ బలోపేతం కోసం కృషి చేద్దామని అన్నారు. జనసేన పార్టీ చేపడుతున్న వివిధ కార్యక్రమాలకు ఎన్ఆర్ఐ జనసైనికులు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. వివిధ నియోజకవర్గాల ఎన్ఆర్ఐ జనసైనికులు అడిగిన ప్రశ్నలకు ఓపికతో సమాధానం ఇచ్చారు.

జనసేన పార్టీ పిఏసి సభ్యులు చేగొండి సూర్య ప్రకాష్ గారు కూడా ఈ జూమ్ కాల్ సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో మనకు దాదాపుగా 6% ఓట్లు వచ్చాయి. కానీ ఇపుడు రెట్టింపు కంటే ఎక్కువ శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉందని చాలా సర్వేలు చెబుతున్నాయి. మరింత బలంగా కష్టపడదామని, క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం కోసం కృషి చేద్దామని తెలియజేశారు. కళ్యాణ్ గారు ఏ నిర్ణయం తీసుకున్నా కార్యకర్తలు తల ఎత్తుకునేలా నిర్ణయాలు తీసుకుంటారని, కావున పొత్తులు కూడా సరైన నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజారాజ్యంలో జరిగిన తప్పులని దృష్టిలో ఉంచుకొని పార్టీలోకి కొత్త నాయకులని తీసుకుంటున్నారన్నారు. రెండు పార్టీల ప్రభుత్వాలను ప్రజలను చూశారు. జనం కూడా కళ్యాణ్ గారి ప్రభుత్వాన్ని చూడాలని ఎదురుచూస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీకి బలమైన స్పందన వస్తుందని అన్నారు. వివిధ నియోజకవర్గాల ఎన్ఆర్ఐ జనసైనికులు అడిగిన ప్రశ్నలకు ఓపికతో సమాధానం ఇచ్చారు.

## జీ-20 పేరుతో రూ.87 కోట్ల జీవీఎంసీ నిధులను కాజేస్తున్న కమిషనర్, షాడో మేయర్లు : జనసేన కార్పొరేటర్లు

**విశాఖపట్నం ( జనస్వరం )** : జీ-20 పేరుతో చట్ట విరుద్ధంగా టెండర్లను కాంట్రాక్టర్లకు అప్పగిస్తూ.87 కోట్ల జీవీకేషన్ నిధులను కమిషనర్, షాడో మేయర్లు కలిసి అన్వేషణలో జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ స్థలం. ఈ మేరకు సోమవారం జీవీసీఎఫ్ని జనసేన ఫ్లోర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేటర్‌లతో చర్చించకుండా, ఆ ముగ్గురు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. వార్డుల్లో ఎక్కడ రోడ్లు బాగోలేవని, రిపేర్లు వేయకుండా, రోడ్ల మీద రిపేర్లు పేరుతో, అబివృద్ధి గాలికి వదిలేసి సమ్మిట్ జీవీకి నిధులను దోచుకుంటున్నాయి. జీ -20 కోట్ల రూపాయలను ఎందుకు ఖర్చు చేశారో, ఇదే నిధులతో వార్డులను ఎందుకు అభివృద్ధి చేయడం లేదని ప్రశ్నించారు. ఫిబ్రవరి 9 నుండి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, అటువంటప్పుడు కోట్ల రూపాయల టెండర్లను ఎలా పిలుస్తారని, జిల్లా కలెక్టర్‌కు, ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. జీవీఈసీ కమిషనర్ బంగ్లా కి రెండింతలు మరమ్మతులు ఖర్చు పెంచేసి పనులు, ఇందులో రెండు కోట్లు కాజేస్తున్నారని. ప్రధానమంత్రి వొచ్చినప్పుడు ఏర్పాట్లు చేసిన రోడ్లను, మళ్ళీ జీ 20 పేరుతో కొత్తవి వేస్తున్నామని చెప్పి దోచుకుంటున్నారని చెప్పారు. పబ్లిక్ బాత్రూం కి గ్రానైట్ పనులు అని చెప్పి లక్షల రూపాయలు దోచుకుంటున్నారని. ఏ యూ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని, గంజాయితో సెక్యూరిటీ ఉద్యోగులు పట్టుబడితే వారిపై చర్యలు ఏవని ప్రశ్నించారు. గంజాయి




అమ్ముతూ పట్టుబడిన ఐదుగురిలో అమ్మిన వ్యక్తి ఏయూ భద్రతా అధికారి వద్ద ఇప్పటికి డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఆ అయిదుగురిని వెంటనే సస్పెండ్ చేసి, భద్రతాధికారి ఖాన్ ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. నూతన గవర్నర్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. ఫ్లోర్ లీడర్ బిశెట్టి వసంతలక్ష్మీ మాట్లాడుతూ టెండర్లు ఖరారు కాకుండా నచ్చిన వారికి, నచ్చిన విదంగా ఇస్తున్నారని చెప్పారు. 3 రోజులు లేకుండా జరిగే సమావేశాల కోసం వార్డులో అభివృద్ధి కోట్లు వృధా అని తెలిపారు. వార్డులో అభివృద్ధి పనులు చేస్తేనే తప్ప , నేటి తన వార్డులో ఎటువంటి పన్నులు ప్రజలకు కట్ట నివ్వనని స్పష్టం చేశారు.

## గాయపడిన జనసైనికునికి ఆర్థిక సహాయం అందించిన జనసేన నాయకులు



**ఆముదాలవలస ( జనస్వరం )** : ఆముదాలవలస నియోజకవర్గం బూర్జ మండలం మదనాపురం గ్రామానికి చెందిన గొర్లె. గోవిందా రావు ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురై గాయపడ్డారు.ఆయనకి జనసేన పార్టీ తరుపున పాలవలస. యశస్వి గారు (పార్టీ PAC సభ్యులు), ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో మరియు గ్రామ జన సైనికులు సమక్షంలో గాయపడిన కార్యకర్త కుటుంబానికి పాత్రుని. పాపారావు ఆర్థిక సాయంగా అక్షరాల 10,000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుర్జ కొల్లివలస ఎంపీటీసీ అంపిలి విక్రమ్, కొల్ల జయరాం, అనంత్ కుమార్, అప్పలరాజు,రాంబాబు మౌళి, తదితరులు పాల్గొన్నారు

## షేక్ రియాజ్ ను కలిసిన శింగరాయకొండ జనసేన నాయకులు



**శింగరాయకొండ, (జనస్వరం)** : మండల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం సాయంత్రం ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ని వారి పార్టీ ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలిశారు. జనసేన నాయకులు మండలంలో రేకెత్తుతున్న సమస్యలను గురించి, కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా రియాజ్ కి వివరించారు, అదే విధంగా మన క్రియశీలక సభ్యుడు ఆవుల ప్రసాద్ అనే వ్యక్తి మరణించగా అతనికి రావాల్సిన క్రియశీలక సభ్యత్వం గురించి రియాజ్ కి వివరించారు. దానికి రియాజ్ సానుకూలంగా స్పందించి ఆవుల ప్రసాద్ క్రియశీలక సభ్యత్వ రుసుము ను వారం రోజులలో వచ్చే విధంగా ఏర్పాటు చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శింగరాయకొండ మండల నాయకులు యన్నం రాము, చొప్పర రానా, సమయం రాజేరేంద్రసాయి, దండే ఆంజనేయులు, వినయ్, కుమార్, శీలం సాయిబ్రంమేంద్ర, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం : లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి



**అనంతపురం, (జనస్వరం)** : నియోజకవర్గంలో రెండవ రోడ్డు గొంగడి రామయ్య ఫంక్షన్ హాల్ పరిసర ప్రాంతాల్లో అనంతపురం నియోజకవర్గ ప్రజలతో మమేకమై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో... ఆ ఆశయాలను వివరిస్తూ స్థానిక ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను, క్రియాశీలక సభ్యత్వ ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, భవాని నగర్ మంజునాథ్, ప్రవీణ్ కుమార్, నారాయణ నాయక్, హేమంత్ నాయక్, కళ్యాణ్, కర్ణ, పురుషోత్తం నాయక్, రాజు, మహేష్ కుమార్, పోతురాజుల అశోక్, పబ్బిసెట్టి మంజునాథ్, ప్రవీణ్ కుమార్, వెంకటకృష్ణ, ప్రతాప్, జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనాధ వృద్ధ తల్లి మృతదేహానికి అంత్యక్రియలు చేసిన జనసైనికులు

**గుడివాడ ( జనస్వరం ) :** గుడివాడ పట్టణంలో పోస్ట్ ఆఫీస్ రోడ్ లో గత కొంతకాలంగా భిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్న ఒక వృద్ధతల్లి రాత్రి అనారోగ్యంతో చనిపోవడంతో అక్కడ ఉన్న స్థానికులు గుడివాడ పట్టణ జనసైనికులకు తెలియజేయగా పోలీస్ వారికి సమాచారం తెలియజేసి ఆ వృద్ధ తల్లి అంతిమ సంస్కారాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ(Rk) మాట్లాడుతూ మానవ సేవ అనే నినాదంతో గుడివాడ పట్టణంలో నా అనే వాళ్లు లేక అనాథలుగా చనిపోవడంతో ఆ మృతదేహాలకు అన్ని మేమే అంత్యక్రియలు చేస్తున్నామని, అదేవిధంగా ఈరోజు మహిళా దినోత్సవం నాడు ఒక వృద్ధతల్లిని అనాదిగా అంత్యక్రియలు చేయడం చాలా బాధాకర విషయం అని అన్నారు. ఆ తల్లి ఎక్కడ పుట్టిందో ఎక్కడ పెరిగిందో తెలియదు కానీ మేము ఆ తల్లికి ఒక కొడుకు లాగా ఈ కార్యక్రమం చేయడం జరిగిందని, మనం పుట్టినప్పుడు ఎంత పవిత్రంగా పుడతామో అదే చివరి దశలో తనువు చాలించినప్పుడు అదే పవిత్రంగా ఉండాలని ఆలోచనతో ఇలాంటి కార్యక్రమాలు చేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటున్నామని తెలియజేశారు.



ఈ కార్యక్రమానికి నాకు తోడుగా ఉంటున్న నా టీం సభ్యులకు మరియు పోలీసు వారికి నా హృదయపూర్వక ధన్యవాదములు అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అయ్యప్ప, చరణ్, సురేష్, మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# "ఆంధ్రా అభివృద్ధి – జనసేనతోనే సాధ్యం" : మనుబోలు గణపతి

సర్వేపల్లి ( జనస్వరం ) : "ఆంధ్రా అభివృద్ధి – జనసేనతోనే సాధ్యం" కార్యక్రమం 31వ రోజు కార్యక్రమం నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం,ముత్తుకూరు మండలం, దువ్వూరి వారి పాలెం గ్రామంలో జరిగింది. ఆంధ్రా అభివృద్ధి జనసేనతోనే సాధ్యం కార్యక్రమంలో భాగంగా ముత్తుకూరు మండలంలోని,దువ్వూరి వారి పాలెం గ్రామంలో జనసేన నాయకులు ఇంటింటికీ చేరి కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మాట్లాడుతూ మా గిరిజనసుల ఇళ్ల పరిస్థితి చూడండి. మా బాధలు పట్టించుకున్నే వారే లేరు.వీధి కుళాయి నీళ్లు ఇళ్ల వాకిలి అంతా చేరిపోయింది. స్థానిక నాయకులకు చెప్పిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల వేళ వచ్చి ఓటు అడుగుతారు కానీ సామాన్యుల బాధలు ఈ వైసీపీ ప్రభుత్వానికి పట్టదు అంటూ వారి ఆవేదనని వ్యక్తం చేశారు. జనసేన నాయకులు మనుబోలు గణపతి మాట్లాడుతూ ఈ పరిస్థితులు మారాలనే, సామాన్యుడికి న్యాయం జరగాలనే పవన్ కళ్యాణ్ గారు జనసేన పార్టీ పెట్టారు. వ్యవస్థలో మార్పు కోసం,అంబేద్కర్ ఆశయాల సాధన కోసం, నగదు రహిత రాజకీయం చేస్తున్నాడు.

# పార్టీ జెండా భుజాన మోసే ప్రతి కార్యకర్తల సంక్షేమం కోసం క్రియాశీలక సభ్యత్వం



**నెల్లూరు ( జనస్వరం ) :** జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త ప్రసన్న ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ సమక్షంలో పార్టీలో చేరి జనసేన క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న పవన్ కళ్యాణ్ గారి అభిమానులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఏ రాజకీయ పార్టీ తీసుకొని నిర్ణయం జనసేన పార్టీ తీసుకుంది అదే క్రియాశీలక పార్టీ క్రియాశీలక సభ్యత్వం. పార్టీ జెండా భుజాన మోసే ప్రతి కార్యకర్తల సంకల్పం పట్టిదలను జనసేన ఏనాడు విస్మరించదన్నారు. పవన్ కళ్యాణ్ గారు జనసేన కార్యకర్తలను ప్రాణప్రదంగా చూసుకుంటారనే దానికి నిదర్శనం ఈ జనసేన క్రియాశీలక సభ్యత్వం.500 రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకున్నా పవన్ కళ్యాణ్ గారు గత సంవత్సరం అదనంగా రెండు కోట్ల రూపాయలు తన సంపాదన నుంచి వెచ్చించి కార్యకర్తల కు భరోసా గా నిలిచారు. ఇప్పటి వరకూ ప్రమాదవశాత్తు మరణించిన దాదాపు 196 మందికి ₹5,00,000 రూపాయలను,అదేవిధంగా 69 మందికి ప్రమాద భీమా ₹50000 రూపాయలు అందించి వారి కుటుంబాలకు జనసేన తరపున భరోసా నిలిచారు. జనసేన నాయకులు,కార్యకర్తలు జనసేన క్రియాశీలక సభ్యత్వం గురించి వివరించి అందరినీ సభ్యులుగా చేర్పించవలసిందిగా బాధ్యత తీసుకోండి అని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ గారికి గాజు గ్లాస్ కి ఈసారి అవకాశం ఇచ్చి జనసేన పార్టీ ని గెలిపించాల్సింది గా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో ప్రసన్న,ప్రశాంత్ గౌడ్,రహీం, సలీం, షామీర్, కార్తీక్,జయ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఏ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు : వినుతా కోట

**శ్రీకాళహస్తి ( జనస్వరం ) :** క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఈరోజు శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా గారు ఏర్పేడు మండలం, చెల్లూరు గ్రామంలో ఇంటింటికీ పర్యటించి క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి వివరించడం జరిగింది. అలానే ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. రైతులను ఏ మాత్రం ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు ఈ ప్రభుత్వం విఫలమైందని, నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటాయని వాపోయారు. అందరికీ అవకాశం ఇచ్చాం, రానున్న ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ కి అవకాశం ఇస్తాం అని ప్రజలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య,



నాయకులు లోకనాథం, ఉదయ్, నితీష్ కుమార్, చందు చౌదరి, భాను, వెంకటరమణ, బాలాజీ, గిరీష్ జనసైనికులు జగదీష్, ప్రకాష్,గాంధీ, లోకేష్, సబ్బరాయులు, నరేష్, లక్ష్మి, మహేష్, ఆనంద్, వాసు, నిరంజన్, లోకేష్, విజయ్, సుబ్రమణ్యం, బతీష్ , వంశీ తదితరులు పాల్గొన్నారు.

# క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగం మండల జనసేన నాయకులు

**ఆత్మకూరు, (జనస్వరం) :** జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేనపార్టీ ఆత్మకూరు నియోజకవర్గం ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ సూచనల మేరకు జనసేనపార్టీ ఆత్మకూరు నియోజకవర్గం ఉపాధ్యక్షులు దాడి భాను కిరణ్ ఆధ్వర్యంలో సంగం మండలంలోని బంగ్లా సెంటర్లో (తాసిల్దార్ ఆఫీస్ ఎదురుగా) క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. జనసేన పార్టీ అధ్యక్షులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ నాయకులను మరియు కార్యకర్తలను, వీర మహిళలను, జనసైనికులను దృష్టిలో పెట్టుకొని క్రియాశీలక సభ్యత్వం అనేది పెట్టడం జరిగినది. క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి జీవిత బీమా 5,00,000/- ; యాక్సిడెంట్ బీమా 50,000/- ; అందచేయడం జరుగుతుంది.



# జనసైనికుడు బస్వా నూకరాజు కుటుంబానికి ఐదు లక్షల బీమా చెక్కు అందజేత

**పిఠాపురం, (జనస్వరం) :** పిఠాపురం మండలం చిత్రాడ జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్త, మొదట నుండి మెగా ఫ్యామిలీకి అభిమానిగా ఉంటూ జనసేన పార్టీ అభివృద్ధికి కృషిచేసిన కుటుంబానికి 5 లక్షల బీమా చెక్కును జనసేన నాయకులు అందించారు. బస్వా నూకరాజుకి నివాళి అర్పించిన అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్, పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జి మాకినీడి శేషుకుమారి, పిఏసి సభ్యులు, కీ.శే. బసవా నూకరాజుకి సభ్యత్వం చేయించిన క్రియాశీలక వాలంటీర్ పెంకే జగదీష్ చేతుల మీదుగా 5 లక్షల రూపాయల బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దుర్గేష్ మాట్లాడుతూ ప్రమాదవశాస్తు ఎవరైనా పార్టీ కార్యకర్తలు గాయపడినా, దురదృష్టవశాత్తు మరణించినా వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే ముందు చూపుతో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ క్రియాశీల సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్కరికి బీమా చేయించారని అన్నారు. ఈ కుటుంబానికి అన్ని విధాలుగా జనసేన పార్టీ ఇన్చార్జిలు, నాయకులు, జన సైనికులు అండగా ఉండాలని తెలియజేశారు. అనంతరం పిఠాపురం జనసేన ఇంచార్జ్ శేషుకుమారి మాట్లాడుతూ దేశంలో మరే ఇతర రాజకీయ పార్టీ చేయని ఒక గొప్ప కార్యక్రమానికి జనసేన పార్టీ అధ్యక్షులు మొదలుపెట్టి, ప్రమాదం జరిగిన సమయంలో వైద్య ఖర్చులకు, ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఆర్థికంగా ఉపయోగపడేలా భీమ పథకానికి తీసుకొచ్చారన్నారు. పవన్ కళ్యాణ్ జనసేన కార్యకర్తకు ఒక అన్నయ్యలా భరోసాని కల్పిస్తూ ఆ కుటుంబాలకు అండగ ఉంటున్నారని, ఇది నూకరాజు పిల్లల పట్ల నిదర్శనమని అన్నారు.



# మొక్కపాడు గ్రామంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం

**సత్తెనపల్లి ( జనస్వరం ) :** రాజుపాలెం మండలం మొక్కపాడు గ్రామంలో జనసేన పార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు, రాజుపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట. నరసయ్య వెళ్లి గ్రామ పెద్దలను కలిసి పవన్ కళ్యాణ్ గారి ఆలోచనలను, జనసేనపార్టీ సిద్ధాంతాలను గ్రామ పెద్దలతో చర్చించడం జరిగినది. పార్టీ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ కృషిచేసి పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి చేరవేయాలని కోరారు. అదే విధంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఈనెల28 వరకు జరుగుతుందని, అధిక సంఖ్యలో క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమం గురించి అవగాహన కల్పించి, జనసేన పార్టీ కుటుంబ సభ్యులుగా ప్రతి ఒక్కరిని ఆహ్వానించాలని కోరటం జరిగినది. అదే గ్రామానికి చెందిన శివాలయం అర్చకులు బెల్లంకొండ కోటేశ్వరరావు, గుండెపోటుతో మరణించాడు. ఆ కుటుంబానికి సానుభూతితో బొర్రా అప్పారావు తన వంతు సహాయంగా 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.



## బీసీలకు పదవి ఒకటే కాదు – సంపూర్ణ అధికారం వచ్చే వరకు పోరాడుతాం



గుంటూరు, (జనస్వరం) : గుంటూరులో నిర్వహించిన బిపి మండల్ గారి విగ్రహ ఆవిష్కరణ మరియు బీసీల ఆత్మగౌరవ సభకు పార్టీలకు అతీతంగా బీసీ సంఘాల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు హాజరు అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రాష్ట్ర ప్రభుత్వం బీసీలను చిన్న చూపు చూస్తుందని, కేంద్ర ప్రభుత్వం, గత ప్రభుత్వం, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం గానీ పేరుకే బీసీలకు పదవులు ఇచ్చి అధికారం ఇవ్వకుండా ఈ ప్రభుత్వాలు వ్యవహరిస్తుందని, ఈ ప్రభుత్వాలు చేస్తున్న పనులపై చిల్లపల్లి శ్రీనివాసరావు మండిపడ్డారు. అలాగే రానున్న రోజుల్లో బీసీలకు ఉన్నతమైన స్థానాన్ని ఇవ్వాలని, రిజర్వేషన్ల కోసం సమిష్టిగా పోరాడతామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అధికార పార్టీని వివిధ కార్యక్రమాల్లో బీసీ గొంతులను నొక్కేస్తున్న వైన్యం చూస్తున్నాము. బీసీలకు న్యాయం చేసే ఏకైక పార్టీ నాయకుడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని గట్టిగా నమ్మి రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ ని సీఎం చేసుకుంటే బీసీలకు న్యాయం చేయగలరని మనస్ఫూర్తిగా కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రంలో ఉన్న బీసీ నాయకులు, బీసీ సంఘాల నాయకులు, రాష్ట్ర నాయకులు, పార్టీలకు అతీతంగా వివిధ పార్టీలకు సంబంధించిన రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ క్రియాశీలక సభ్యునికి ఇన్సూరెన్స్ అందించిన జనసేన నాయకులు



**అమలాపురం ( జనస్వరం )** : జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు అందజేసే ప్రమాద బీమా పథకంలో భాగంగా అమలాపురానికి చెందిన తోట కిరణ్ అనే జనసైనికుడు ప్రమాదానికి గురైనారు. చికిత్స చేయించుకున్న సందర్భంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు పంపించిన 28 వేల రూపాయలు చెక్కును నియోజకవర్గ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకి అందజేయడం జరిగింది. పార్టీ కార్యకర్తలకు ప్రమాదం సంభవించినప్పుడు వారి కుటుంబాలకు భరోసాగా అండగా ఉండే కార్యక్రమం క్రియాశీలక సభ్యత్వ ప్రమాద భీమా పథకంఅని అన్నారు. ఇది కేవలం పవన్ కళ్యాణ్ గారు జన సైనికులు పట్ల కార్యకర్తల పట్ల ప్రేమతో వారి కుటుంబాలకు భరోసాగా ఏర్పాటు చేసిన పథకం. అందులో భాగంగానే ఈరోజు తోట కిరణ్ కుటుంబానికి 28 వేల రూపాయలు చెక్కు ఇవ్వడం జరిగిందన్నారు.

## పవనన్న ప్రభుత్వంలో స్వర్ణకారుల కుటుంబాలను ఆదుకుంటాం - కేతం రెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు సిటీ ( జనస్వరం ) : జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 275వ రోజున 47వ డివిజన్ సంతపేటలోని గుప్తా పార్క్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో స్వర్ణకారుల కుటుంబాలు ఎక్కువగా నివసిస్తున్నారని, ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ స్వర్ణకారుల సమస్యలు తీరడం లేదని, బంగారు పని చేసుకునే వారికి ఏమి బాధలు ఉంటాయిలే అని భావిస్తున్నారా అని ప్రశ్నించారు. దేశంలో ముంబై మహానగరం తర్వాత ఎక్కువ స్థాయిలో స్వర్ణకార కార్మికులు నివసించే ప్రాంతం మన నెల్లూరు నగరం అని, ఇక్కడ పని చేసే కార్మికుల సమస్యలు తనకు అణువణువునా తెలుసని అన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో రాబోయేది పవనన్న ప్రభుత్వమే అని, పవన్ కళ్యాణ్ గారి దృష్టికి ఇక్కడి సమస్యలన్నీ తీసుకెళ్ళి స్వర్ణకారుల కుటుంబాలను ఆదుకుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ పోరాట ఫలితంగా పేదలకు టిడ్కో ఇళ్లు



చిలకలూరిపేట, (జనస్వరం) : ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం మీద అలుపెరుగని పోరాటం చేస్తాం.. ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తూనే ఉంటాం.. అని నిరూపించారు చిలకలూరిపేట జనసేన శ్రేణులు. చిలకలూరిపేట పట్టణ పరిధిలో టిడ్కో ఇళ్ల సమస్యకు పరిష్కారం చూపగలిగారు. జనసేన పోరాట ఫలంగా టిడ్కో ఇళ్ల కోసం ఏళ్ల తరబడి వేచి చూసిన లబ్ధిదారులు ఒక్కొక్కరుగా గృహ ప్రవేశాలు చేస్తూ జనసేనకు జేజేలు కొడుతున్నారు. టిడ్కో గృహ ప్రవేశాలతో జనసేన ఖాతాలో మరో ప్రజా విజయం చేరిందని స్థానిక నాయకులు చెబుతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా, చిలకలూరిపేట పట్టణ పరిధిలో మొత్తం 4,600 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహ నిర్మాణం చేపట్టారు. అందులో మొదటి విడతగా 2,150 మంది లబ్ధిదారులకు కేటాయింపులు ఉంటాయని చెప్పిన ప్రభుత్వం ఇచ్చిన మాటను బుట్టదాఖలు చేసింది. ఈ వ్యవహారంపై జనసేన పార్టీ స్థానిక నాయకులు అలుపెరుగని పోరాటం చేశారు. పురపాలక సంఘం అధికారుల మీద తీవ్ర స్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చారు. దిగివచ్చిన అధికారులు మొదటి విడత ఇచ్చిన హామీ మేరకు విడతల వారీగా లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపు ప్రక్రియ మొదలు పెట్టారు. మొదట 800 మందికి తాళాలు ఇచ్చిన యంత్రాంగం, ఇప్పుడు మరో 100 మందికి గృహప్రవేశాలు చేసే అవకాశం కల్పించారు. శనివారం పార్టీ నాయకులు పెంటేల బాలాజీ తదితరులు గృహ ప్రవేశాలు చేసిన ఇళ్లలో సౌకర్యాలు పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను పలుకరించగా జనసేన పోరాట ఫలంగానే తాము గృహప్రవేశాలు చేయగలిగామని, ఇది ఖచ్చితంగా జనసేన విజయమని కొనియాడారు. జనసేన నేతలు మాట్లాడుతూ లబ్ధిదారులకు కేటాయించిన 4,600 ఇళ్లలో గృహప్రవేశాలు పూర్తి చేయించే వరకు జనసేన పార్టీ పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. మౌలిక వసతుల కల్పన వ్యవహారంలో ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

మదనపల్లి, (జనస్వరం) : జనసేనపార్టీ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పవన్ కళ్యాణ్ ప్రారంభించిన జనసేనపార్టీక్రియాశీలకసభ్యత్వనమోదుకార్యక్రమాన్ని దిగ్విజయం చేయాల్సిందిగా జన సైనికులను మై ఫోర్స్ మహేష్ కోరారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, సంక్షేమమే ముఖ్య ఉద్దేశంగా క్రియాశీలక సభ్యత్వ నమోదు శిబిరాలు ప్రారంభించడం జరిగింది. జనసేన పార్టీలో పని చేస్తున్న కార్యకర్తలుతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఆపద సమయంలో ఆపన్న హస్త అందించే విధంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం రూపొందించడం జరిగిందని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని జనసేన పార్టీ సభ్యత్వం తీసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ వెల్లడించారు. మదనపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి జనసేన పార్టీ సానుభూతిపరులున్ని పవన్ కళ్యాణ్ అభిమానుల్ని జనసైనికులుగా మార్చేందుకు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుని జనసేన పార్టీ కుటుంబంలో ప్రతి ఒక్కరిని ఆహ్వానించి జనసేన పార్టీ సభ్యులుగా చేర్చుకోవాల్సిందిగా ఈ సందర్భంగా డాక్టర్ మై ఫోర్స్ మహేష్ తెలియజేశారు. అందరూ కష్టపడి రాష్ట్రంలోనే మదనపల్లి నియోజకవర్గం నియోజకవర్గంలో మొదటి స్థానంలో నిలపాలసిందిగా వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ జండా ముఖ్య ఉద్దేశంగా ప్రతి ఒక్కరూ పని చేయాల్సిందిగా, జనసేన పార్టీ సభ్యత్వం తీసుకుదలచిన వారు మీ ఫోటో ఆధార్ కార్డు ఫోటో నామిని ఆధార్ కార్డు ఫోటో ఫోన్ నెంబర్ తో పాటు 500 రూపాయలు ఫోన్ పే గూగుల్ పే పేటీఎం ద్వారా చేసి మా జనసేన పార్టీ వాలంటరీ దగ్గర నుంచి సభ్యత్వం తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన చిత్తూరు జిల్లా లీగల్ జిల్లా అధ్యక్షులు అమర్ నారాయణ, జనసేన నాయకులు సందీప్, ప్రవీణ్, గంగాధర్, అయ్యాజ్, ధరణి, నరేష్, నాగేంద్ర, హర్ష తేజ, మహిళా నాయకురాలు మల్లికా, శోభ, రూప తదితరులు పాల్గొన్నారు.



## విజయనగరంలో పేదల గూళ్లపై సర్కారీ జులుం



**విజయనగరం, (జనస్వరం)** : అందరికీ ఇళ్లు పథకం కింద వైసీపీ ప్రభుత్వం ఎంత మంది పేదలకు ఇళ్లు నిర్మించి ఇచ్చిందో తెలియదు గాని.. అడుగడునా ఇష్టారాజ్యంగా కూల్చివేతలు మాత్రం సాగిస్తోంది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుంచి అడ్డదిడ్డమైన కూల్చివేతలతో కూల్చివేతల సర్కారుగా జగన్ రెడ్డి ప్రభుత్వం ముద్ర వేయించుకుంది. పేదల గూళ్లు కూల్చే వ్యవహారంలో కనీస నిబంధనలు కూడా పాటించడం లేదు. విజయనగరం పట్టణ పరిధిలోని 40వ వార్డులో శుక్రవారం ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా అధికారులు ఇళ్ల కూల్చివేతలకు పూనుకున్నారు. స్థానికులు ఎందుకు కూల్చివేస్తున్నారో చెప్పాలని అడుగుతున్నా పట్టించుకోకుండా పోలీసుల సాయంతో అందర్నీ రోడ్ల మీదకు ఈడ్చేసి కూల్చివేతలు చేపట్టారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. పేదల గూళ్లు ఎందుకు కూలుస్తున్నారంటూ ప్రశ్నించారు. కూల్చివేతలకు అడ్డుతగులుతున్నారన్న నెపంతో యశస్వితో పాటు పార్టీ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ యశస్విని దుర్భాషలాడడం సర్వత్ర విమర్శలకు తావిస్తోంది.

## రాజానగరం నియోజకవర్గంలో జనసేన పార్టీలోకి భారీ చేరికలు



**రాజానగరం, (జనస్వరం) :** రాజానగరం నియోజకవర్గం, రాజానగరం జీఎస్ఎల్ పెట్రోల్ బంక్ పక్కనున్న పార్టీ కార్యాలయం నిర్మాణంలో ఉన్న ప్రదేశంలో జరిగిన బహిరంగ సభలో జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ, నా సేన కోసం నా వంతు కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ లో కీలకంగా పనిచేసిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొత్తపల్లి రఘు మాదిగ వారి అనుచరుగణం, వారి బంధువులు సుమారు 400 మంది జనసేన పార్టీలో చేరారు. వారందరికీ బత్తుల దంపతులు జనసేన కండువాలు వేసి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మాదిగ సామాజిక వర్గంలో రాజకీయంగా మంచి పట్టు ఉన్న కొత్తపల్లి రఘు మాదిగ చేరికతో రాజానగరం నియోజకవర్గంలో సమీకరణాలు మారనున్నాయి. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో రాజకీయంగా మంచి పట్టు ఉన్న కొత్తపల్లి రఘు జనసేన పార్టీలో చేరికతో మరింత ఉత్సాహంగా పనిచేసి, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలపరిచి రానున్న ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తామని, టికెట్ విషయం, పొత్తుల విషయం దయచేసి ఎవరూ మాట్లాడవద్దని, ఆ విషయాన్ని అధినేత పవన్ కళ్యాణ్ చూసుకుంటారని, పవన్ కళ్యాణ్ నిర్ణయానికి అందరూ కట్టుబడి పని చేద్దామని, మహనీయులు బిఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేది పవన్ కళ్యాణ్ మాత్రమేనని, ఈ అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే అందరూ సమిష్టిగా పోరాడాలని ముఖ్యంగా రాజానగరం నియోజకవర్గంలో గుట్టలు, కొండలు, చెరువులు, ఇసుక తినేస్తున్న ఈ అవినీతి బకాసుర వైసిపి నాయకులు నుండి నియోజకవర్గాన్ని రక్షించాలంటే అన్ని వర్గాల ప్రజలు జనసేన పార్టీని ఆదరించి రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ విజయాన్ని కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీలో చేరిన కొత్తపల్లి రఘు మాట్లాడుతూ రాజ్యాధికారం కొన్ని కుటుంబాలకే పరిమితమైన ఈ ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో సామాన్యులకి సమన్యాయం గానీ, రాజ్యాధికారం గానీ వచ్చే అవకాశం లేదని, ఇటువంటి పరిస్థితుల్లో నిస్వార్థంగా, నిజాయితీగా రాష్ట్రం కోసం సామాన్య ప్రజల కోసం రాష్ట్రంలో ఎవరైనా పని చేస్తున్నారంటే అది ఒక పవన్ కళ్యాణ్ మాత్రమేనని, అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరగాలంటే అది ఒక జనసేన పార్టీ తోనే సాధ్యమని, అందుకే జనసేన పార్టీలో చేరానని, పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు, రాజకీయ విలువలు అందరూ కలిసి ముందుకు తీసుకెళ్లాలని, నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా, ఎవరికి ఏ ఆపద వచ్చినా, బత్తుల బలరామకృష్ణ స్పందిస్తున్న తీరు, వారిని ఆదుకుంటున్న గుణం తనకు ఎంతగానో నచ్చిందని అందుకే వారి నాయకత్వంలో పని చేయాలని నిర్ణయించుకున్నానని.. ఇందుకు ఉదాహరణ మొన్న కోటికేశవరం గ్రామంలో దళిత యువకుడి మృతి విషయంలో ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు పోరాడిన తీరు, వారి కుటుంబానికి న్యాయం జరిగిన విషయం ఈ సందర్భంగా అందరికీ గుర్తుచేసి, రానున్న రోజుల్లో మరింత మందిని జనసేన పార్టీలో చేరుస్తానని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఇక్కడ జనసేన పార్టీదే విజయమని అన్నారు.. ఈ చేరికల్లో కీలకపాత్ర పోషించిన బొడ్డపాటి నాగేశ్వరరావు, బొంగా స్టాలిన్, కండవల్లి వీరబాబు లను పలువురు ప్రశంసించారు..

## సీఎం జగన్ రెడ్డి సమీక్షలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ కి వచ్చింది సున్నా మార్కులు



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 274వ రోజున 47వ డివిజన్ సంతపేటలోని గుప్తా పార్క్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఒకప్రక్క ఎమ్మెల్యేలు గడప గడపకు తిరిగి తాము చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తేనే వారు మళ్ళీ గెలుస్తారని సీఎం జగన్ రెడ్డి గారు చెప్తుంటే మరోప్రక్క నెల్లూరు సిటీ నియోజకవర్గంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా నెగ్గి, ఒకసారి మంత్రిగా పనిచేసిన అనిల్ కుమార్ యాదవ్ మాత్రం తన ముఖం చూసి ఎవరూ ఓటు వేయరని, తనకంత సీన్ లేదని బహిరంగంగా చెప్తూ తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. అనిల్ కుమార్ యాదవ్ నగరానికి సంబంధించి ఏమైనా అభివృద్ధి చేసుంటే కదా గడప గడపకు వెళ్ళి చెప్పుకోవడానికి అని దుయ్యబట్టారు. మూడు కాలువల బినామీ కాంట్రాక్టు కోసం పేదల ఇళ్ళను కూడా పగలగొట్టి వందల కోట్లు దోచుకోవడంతో నెల్లూరు సిటీ నియోజకవర్గంలో వైసీపీ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిపోయిందని, అందుకే సీఎం జగన్ రెడ్డి సమీక్షలో అనిల్ కుమార్ యాదవ్ కి సున్నా మార్కులు వచ్చాయని అన్నారు. నియోజకవర్గంలో బలమైన శక్తిగా జనసేన పార్టీ మారిందని, పవన్ కళ్యాణ్ పై నగర ప్రజలు అపూర్వ అభిమానాన్ని చూపుతున్నారని, ప్రజలందరి ఆశీస్సులతో ఎన్నికలు ఎప్పుడు జరిగినా గెలవబోయేది తామేనని కేతంరెడ్డి వినోద్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం పట్టని ప్రభుత్వం ఇది : బత్తుల బలరామకృష్ణ



**రాజానగరం, (జనస్వరం) :** రైతు ప్రభుత్వమని డప్పు కొట్టుకుంటున్న వైసీపీ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి తూట్లు పొడుస్తుందని రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో రైతుల పరిస్థితి దీనంగా తయారయ్యిందని, పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కోరుకొండ మండల పరిధిలోని కాపవరం తదితర గ్రామాల రైతులతో కలిసి బత్తుల బలరామకృష్ణ స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లారు. రైతుల సమస్యలు తహసీల్దార్ కు వివరించారు. నెల రోజులుగా రైతులకు కనీసం గోనె సంచులు కూడా దొరకడం లేదని, తక్షణం గోనె సంచులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధర రైతులకు దక్కేలా చూడాలని, రైతుల ఖాతాల్లో సాధ్యమైనంత త్వరగా డబ్బు జమ అయ్యేలా చూడాలని కోరారు. ధాన్యం కొనుగోలు గడువును మరింత పెంచాలన్నారు. ధాన్యం రవాణా ఖర్చులు అంటూ బస్తాకు రూ. 200 బారం రైతుల మీద మోపడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం మిల్లర్లకు తలొగ్గి రైతులకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే త్వరలో నియోజకవర్గ స్థాయిలో రైతులతో కలిసి ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. సొంత ప్రయోజనాల కోసం రాష్ట్ర హక్కులను వైసీపీ కాలరాస్తోందని మండిపడ్డారు. మద్దతు ధర, ధాన్యం కొనుగోళ్ల వ్యవహారంలో జనసేన పార్టీ రైతులకు పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కోరుకొండ మండల జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుల వర్గ పోరుతో నెల్లూరు జిల్లాలో సాధించిన అభివృద్ధి శూన్యం



**నెల్లూరు ( జనస్వరం ) :** జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ జనసేన కార్యకర్తల ఆత్మీయ పలకరింపులో భాగంగా ఈరోజు రెండవ డివిజన్లో కార్యకర్తలు బాలు ,వినోద్ మళ్ళీ,శ్రీకాంత్ ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యుల మద్దతు కోరుతూ ఇరుగు పొరుగు వారిని జనసేన పార్టీని ఈసారి గెలిపించాల్సిందిగా కోరారు. జనసేన క్రియా సభ్యుల సభ్యత్వం యొక్క ఆవశ్యకతను తెలియజేసి వారికి సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు రూరల్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు కానీ వాటిని ఎవరు పూర్తి చేయాలో అర్థం కావట్లేదు. నియోజకవర్గం వైసీపీ నాయకుల వర్గపోరుతో అభివృద్ధి కుంటుపడింది. గతంలో పని చేసిన కాంట్రాక్టర్లకు డబ్బులు ఎవరిని అడిగి తీసుకోవాలి, ఎటు వెళ్తే ఏమవుతుందని అయోమయ పరిస్థితిలో ఉన్నారు. కార్పొరేటర్లు కాంట్రాక్టర్లు ఎవరికి మద్దతు ఇస్తే ఏమవుతుందో ఎప్పుడు ఎక్కడ డబ్బులు ఆగుతాయో అని అల్లాడుతున్నారు. పదవులకై పాకులాడే వారికి కాక ప్రజల సమస్యల పై పోరాడే నాయకులను ఎన్నుకోవాలి అని అన్నారు. ప్రజలను పట్టించుకునే నాథుడే లేదు,పాత కొత్త వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆధిపత్య పోరుతోనే నెల్లూరు రూరల్ నియోజకవర్గం అల్లాడుతుందని తెలిపారు. వీరికి మూడో ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న జనసేన పార్టీకి ఓటు వేసి ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలని రానున్న రోజుల్లో ప్రజా ప్రభుత్వానికి జనసేన పార్టీకి అవకాశం ఇచ్చి పవన్ కళ్యాణ్ గారిని గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో పాటు బాలు, శ్రీకాంత్, మళ్ళీ, వినోద్, శ్రీకాంత్, ప్రశాంతి గౌడ్ అమీన్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## యశస్వినిపై అట్రాసిటీ కేసు పెట్టడాన్ని ఖండిస్తున్నాం

**విజయనగరం, (జనస్వరం) :** బొగ్గుల దిబ్బ వద్ద నివాసముంటున్న నిరుపేదల ఇళ్ల తొలగింపును నిరసిస్తూ, బాధితుల తరుపున ప్రశ్నించినందుకు పాలవలస యశస్వినిపై అట్రాసిటీ కేసు నమోదు చేయడాన్ని జనసేన పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని రేగిడి లక్ష్మణరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంటనే ఆమెపై పెట్టిన కేసును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ ఇలా తప్పుడు కేసు పెట్టడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంస్కృతి రాజకీయాల్లో శ్రేయస్కరం కాదన్నారు. కేసులకు తమ పార్టీ నాయకులు భయపడే ప్రసక్తే లేదన్నారు. న్యాయపరంగా కేసులను ఎదుర్కొంటామని తెలిపారు.

## జనసేన కార్యకర్తకి ఇన్స్యూరెన్స్ చెక్కును అందజేసిన జనసేన యువ నాయకులు గెద్దం చైతన్య



**నక్కపల్లి, (జనస్వరం) :** నక్కపల్లి మండలం చిన్న దొడ్డిగొల్లుకి చెందిన జనసైనికుడు బద్ది గంగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాపడి వైద్య చికిత్స అనంతరం కోలుకున్నారు. క్రియాశీలక సభ్యత్వం ఉన్నందున జనసేన పార్టీ కార్యాలయం నుండి 5 వేలు రూపాయలు చెక్కును సీనియర్ నాయకులు గెద్దం బుజ్జి అధ్వర్యంలో యువ నాయకులు గెద్దం చైతన్య గంగరాజుకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నల్లల రత్నాజి, వెలగా బుజ్జి, బద్ది గోవిందరావు, బోయిన సురేష్, లోవరాజు, తాతాజి, రాంబాబు, వెలగా కన్నారావు, బాబ్జి మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# విజయవాడ దుర్గమ్మవారికి కట్టని చీరలను కట్టినట్లు చూపిస్తూ నిలువు దోపిడి : పోతిన మహేష్

**విజయవాడ, (జనస్వరం)** : వారాహి విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో విజయవంతం అయినందుకే వైసీపీ స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు డైరెక్షన్లో చీరల కాంట్రాక్టర్ సంపర శ్రీనివాసరావు విషం చిమ్మే ప్రయత్నం చేసి చీర అంశాన్ని రాజకీయం చేశారని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి, నగర అధ్యక్షుడు పోతిన మహేష్ అన్నారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వారాహి ప్రచార రథానికి నిమ్మకాయ కూడా టైర్ కింద పెట్టని సదరు కాంట్రాక్టర్ పవన్ కళ్యాణ్ కి చీర బహుమతిగా ఇస్తారా? బహుమతిగా ఇవ్వాలనుకుంటే మమ్మల్ని సంప్రదించాలి కదా, చీరల కాంట్రాక్టర్ సంపర శ్రీనివాసరావు వైసీపీకి వెల్లంపల్లి శ్రీనివాసరావుకి బ్యానర్లు కడుతూ ఉంటారు. ఈ విషయం విజయవాడ నగరంలో అందరికీ తెలుసు, చీర విలువ విషయంలో కూడా ఎవర్ని సంప్రదించకుండా, వారాహి ప్రత్యేక పూజలు కోసం అమ్మవారి ఆలయం విచ్చేసిన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని ఆ కార్యక్రమం విజయవంతం చేసినందుకు తన మీద రాజకీయం చేసే ప్రయత్నం చేశారని తెలిపారు. కానీ అమ్మవారి దయ మా మీద ఉంది అమ్మవారి కరుణ కటాక్షాలు తమ మీద ఉన్నాయని, దుష్టశక్తులు మా మీద ఎన్ని దుష్ప్రచారాలు చేయాలని ప్రయత్నం చేసిన విషం కక్కిన చివరికి విజయం మాదేనన్నారు. అమ్మవారికి చీర సమర్పించిన ఒక గంటలోపే రసీదు రాసి విలువ తక్కువ చేసి బహిర్గతం చేయాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. గతంలో ఏనాడైనా ఇలా జరిగిందా సీఎం జగన్, చంద్రబాబు నాయుడు, గవర్నర్ వచ్చినప్పుడు ఇలా ఎందుకు బహిరంగంగా రసీదు రాసి ప్రచారం చేయలేదని, ఇందులో చీరాల కాంట్రాక్టర్ సంపర శ్రీనివాసరావు కుట్రని స్పష్టంగా అర్థం చేసుకోవచ్చన్నారు. ఈవో సెలవు పెట్టి నాలుగు రోజులు బయటికి వెళ్లిన సమయంలో ఇతను రాజకీయం




చేసి అమ్మవారికి పవన్ కళ్యాణ్ సమర్పించిన చీర అంశాన్ని కావాలనే దుష్ప్రచారం చేయాలని పన్నాగం పన్నారని తెలిపారు. ఇదంతా వెల్లంపల్లి శ్రీనివాసరావు డైరెక్షన్లోనే చేశారని తెలియజేశారు. అమ్మవారి ఆలయంలో చీరల కాంట్రాక్టర్ రాజకీయం చేస్తున్నందున అతనిపై ఈవో విచారణ చేపట్టాలని, దొంగ చీరలు అమ్ముతూ దుర్గమ్మ భక్తుల మనోభావాలను దారుణంగా దెబ్బతీస్తున్న కాంట్రాక్టర్ సంపర శ్రీనివాసరావు పై చర్యలు తీసుకోవాలని, హిందువుల మనోభావాలను ఘోరంగా అవమానిస్తున్నా కాంట్రాక్టర్ ను తక్షణమే సస్పెండ్ చేసి బ్లాక్లిస్టులో పెట్టాలని, చీరలు అమ్మవారికి కట్టినవి కావని, బయటనుంచి లిఫ్ట్ మార్గంగా తీసుకువచ్చి స్టాల్లో పెట్టి భక్తులను మోసం చేస్తూ పెద్ద ఎత్తున మాయ చేస్తూ అక్రమంగా అమ్మవారి భక్తుల దగ్గర దోచుకుంటున్నారని, అందుకు సంబంధించిన ఫోటోలు సాక్షాలను విడుదల చేస్తున్నామని, ఈ వైసీపీ సంపర శ్రీనివాసరావు చీరల కాంట్రాక్టర్ అసలు రెండు విక్రయ కేంద్రాలు ఎందుకివ్వాలని, ఒకటి అంతరాలయం బయట మరొకటి ఘాట్ రోడ్డు ఓంకారం మలుపు వద్ద, వీటికి అద్దె వసూలు చేస్తే ఒక్కొక్క షాప్ కి నెలకి రూ.10 లక్షల చొప్పున రెండు షాపులకి రూ.20 లక్షలు ఏడాదికి రూ.రెండు కోట్ల 40 లక్షలు అద్దె వసూలు చేయాలని, కరోనా కి ముందు ఆలయ అధికారులే చీరల విక్రయం చేపట్టే వారిని ఆ సమయంలో ఆలయానికి రూ.నాలుగు కోట్ల 80 లక్షల ఆదాయం వచ్చేదని కరోనా వంకతో కావాలని అప్పటి దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు అండదండలతో కేవలం రూ.మూడు కోట్ల 40 లక్షల కే కాంట్రాక్ట్ కొట్టేసి అమ్మవారి ఆలయ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి కొట్టారని, వీరి దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని, వారం రోజుల కిందట అగరబత్తి అమ్మకాల షాప్ కు ఐదు బై ఐదు షాపునకు నెలకు రూ.1,52,000 అద్దె ఖరారు చేశారు. మరి ఇతని దగ్గర 15 .20 వెడల్పు గల 2 షాపులకు ఎంత అద్దె వసూలు చేయాలని, జీఎస్టీ వసూలు విషయంలో కూడా అనేక అనుమానాలు ఉన్నాయని దీనిపై కూడా భక్తులకు పూర్తి వివరాలు అందజేయాలని, ప్రతి చీర ఎంఆర్ రిజిస్టర్ లో ఎంటర్ అవుతుందా లేదా ప్రతి చీరకు నెంబర్ వేస్తున్నారా లేదా అనే అంశంపై ఈవో విచారణ చేపట్టాలని, ఆర్ సిల్క్ చీర బయట రూ.250 రూపాయలు కానీ అమ్మవారికి కట్టామని భక్తుల మోసం చేస్తూ కాంట్రాక్టర్ రూ.800లు వసూలు చేస్తున్నారని సదర్ కాంట్రాక్టర్ మోసాలపై దేవాదాయ శాఖ విచారణ చేపట్టాలని, ఈవో కాంట్రాక్టర్ ముసుగు వేసుకొని రాజకీయం చేస్తున్న సదర్ కాంట్రాక్టర్ సంపర శ్రీనివాసరావు అండ్ కోపై తక్షణమే చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో వచ్చేవారం పెద్ద ఎత్తున ధర్నా చేపడతామన్నారు. అదేవిధంగా ఆలయపాలక మండల్లో నాయి బ్రాహ్మణులకు స్థానం కల్పిస్తామని ప్రత్యేక ఆర్డినెన్స్ గవర్నర్ ద్వారా విడుదల చేయించిన రోజునే నాయి బ్రాహ్మణులను మోసం చేసిన చరిత్ర సీఎం జగన్ గదని వారు తక్షణమే నాయి బ్రాహ్మణ క్షమాపణ చెప్పాలని, ఈ అంశంపై దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ స్పందించాలని డిమాండ్ చేశారు.

## జనసేన పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదు

**విజయనగరం ( జనస్వరం )** : జనసేన పార్టీ రాష్ట్ర ప్రధనకార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్వి పైన మరియు మరికొంతమంది జనసైనికులను మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర దళితసత్తా అధ్యక్షుడు రేగిడి లక్ష్మణరావు బుధవారం విజయనగరం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత కొన్నేళ్లుగా నివాసముంటున్న బొగ్గుల దిబ్బ లో ప్రజలను ఉన్నపళంగా రొడ్డుకీడ్చడాన్ని ఖండిస్తూ.. ప్రజల పక్షాన నిలిచిన జనసేన పార్టీ నాయకురాలు యశస్వి పై అక్రమంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడం దారుణమని, దీన్ని ప్రభుత్వం, అధికార పార్టీ నాయకుల నిరంకుశత్వానికి నిదర్శనమని,మీ తాటాకు చప్పుళ్లకు జనసేన బెదిరేదీ లేదని, ప్రజల పక్షాన జనసేన అహర్నిశలు పోరాడుతుందని,ప్రజలంతా వైసీపీ ప్రభుత్వం అరాచకాలను గమనిస్తుందని, సరియైన సమయంలో సరియైన గుణపాఠం ప్రజలంతా చెప్పడానికి సిద్ధంగా



ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో దళిత,గిరిజన మహిళలకు తీవ్రమైన దాడులు, అత్యాచారాలు,హత్యలు,లైంగిక వేధింపులు జరిగినప్పుడు ఏమయ్యాయి ఈ కేసులు,ఈ చట్టాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. పార్టీ ప్రతినిధి, మహిళ అనికూడా చూడకుండా పోలీసు అధికారులు దురుసుగా ప్రవర్తించారని, ప్రజాస్వామ్యంలో హక్కులను కాలరాస్తున్నారని, అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్ పెట్టిన కేసును వెనక్కు తీసుకోవాలని కోరారు.

## జనసేన పార్టీలోకి చేరిన RUSH హాస్పిటల్ అధినేత Dr. సిపాయి సుబ్రమణ్యం

శ్రీకాళహస్తి, (జనస్వరం) : RUSH హాస్పిటల్ అధినేత, 2009 ఎన్నికల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గం తరపున ప్రజారాజ్యం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన Dr. సిపాయి సుబ్రమణ్యంని శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేనపార్టీ ఇంఛార్జి వినుత కోటా తిరుపతిలోని తన కార్యాలయంలో కలిసి జనసేన పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. సిపాయి సుబ్రమణ్యం తెలుగు దేశం పార్టీకి రాజీనామా చేశారు. టీడీపీ కార్యనిర్వహణ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి నిన్నటి రోజు పార్టీలో తగిన ప్రాధాన్యత లభించలేదని, ప్రజారాజ్యం పార్టీ ప్రస్థానం నుండి ఆయన్ని ఆదరించిన అనుచరులకు, నమ్మి వెంట నడిచిన వారికి న్యాయం చెయ్యలేక పోయానని అసంతృప్తితో రాజీనామా చేశానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏమి ఆశించకుండా తనని గుర్తించి, గౌరవించి తగిన ప్రాధాన్యత ఇచ్చిన ఏకైక వ్యక్తి మెగాస్టార్ చిరంజీవి మాత్రమే అని తెలిపారు. తన సంపూర్ణ మద్దతు జనసేన పార్టీకి ఉంటుందని, 30 సం. లు గా వినుత కుటుంబంతో అనుభందం ఉన్నందున వినుతకి పూర్తి మద్దతు, ఆశీస్సులు ఉంటుందని తెలిపారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను వినుతకి పరిచయం చేశారు.

## 18 వ డివిజన్ వంగాయగూడెం పంట కాలువలోని పూడికను తొలగించండి డిమాండ్



**ఏలూరు, (జనస్వరం)** : ఏలూరు నియోజకవర్గం 18 వ డివిజన్ వంగాయగూడెంలో ఉన్న పంట బోదెలోని పూడికను తొలగించాలని ఏలూరు జనసేనపార్టీ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. ఆ ఏరియాను పరిశీలించిన ఆయన వెంటనే పూడికలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ కృష్ణ కెనాల్ నుండి బాపిస్టు వారి పేట, గొల్లాయగూడెం, వంగాయ గూడెం, సుబ్రహ్మణ్యం కాలనీ మీదుగా పోనంగికి వెళ్లే పంట బోదె ను మురికి బోదె మార్చేశారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిశుభ్రత అనేది మూలన పడ్డాయి. ఈ పంట బోదె పూర్తిగా చెత్త వ్యర్థాలతో నిండిపోయింది. ప్రక్కనే ఉన్న నుయ్యి సైతం పాడైపోయింది. స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల నానికి, మేయర్ కి కొత్తగా వచ్చిన కమిషనర్ కి సిబ్బందికి మీడియా రూపంలో ఈ విషయాన్ని తెలియజేస్తున్నాం. ఈ సమస్యకు తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. మీరు పన్నులు వసూలు చేస్తున్నారు. కాలువలోని పూడికను తొలగించలేరా ? పరిసర ప్రాంతాల్లోకి వాసన రాకుండా చేయండి. మేము మీ దగ్గర నుండి వాటాలు అడగడం లేదని ప్రజా సమస్యను పరిష్కారం చేయమని మాత్రమే డిమాండ్ చేస్తున్నాం. మీ అధికారాన్ని మాకు ఇవ్వమని అడగడం లేదు. ఏదైతే సమస్య ఉన్నాయో ఆ సమస్యను పరిష్కారం చేయమని మాత్రమే అడుగుతున్నాం. ప్రజల వద్ద నుండి జీతాలు తీసుకుంటున్న అధికారులు, గౌరవ వేతనము తీసుకుంటున్న మేయర్, ప్రభుత్వ ధనంతో లక్షల్లో జీతాలు తీసుకుంటున్న ఎమ్మెల్యే మూడు దఫాలుగా ఏలూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. ఈ ఏరియాలో ఎస్సీలు, ఎస్టీలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. వాళ్ళందరూ పేదవాళ్లు. పేదవాళ్లంటే మీకు లెక్క లేదా ? ఎస్సీ సామాజిక వర్గాలు నివాసం ఉండే ఏరియా ఇది. వీళ్ళు మురికి రూపంలోనే ఉండాలా ? దోమల మధ్యనే బతకాలా ? అని ప్రశ్నించారు. తక్షణమే ఈ సమస్యకు పరిష్కారం చేయాలని ఈనెల 20వ తేదీ వరకు మీకు గడువు ఇస్తున్నాం. లేని పక్షంలో 21వ తేదీ నుండి జనసేన పార్టీ తరపున ఆ మురికి కాలువలోని వ్యర్థాలను తొలగిస్తామని జనసేన పార్టీ నుండి హెచ్చరిస్తున్నాం. ఇప్పటికైనా మీకు చలనం ఉంటే బాధ్యత ఉంటే ప్రజల ఓటుతో గద్దెనెక్కిన మీరు కనీసం ప్రజల పక్షాన ఎప్పుడైనా నిలబడ్డారా ? మీకు నైతిక విలువలు అనేవి ఉన్నాయా ? ఇప్పటికైనా స్పందించాలని లేనిపక్షంలో ఈ విషయాన్ని పూర్తి సీరియస్ గా మేము తీసుకుంటామని జనసేన పార్టీ నుండి నిర్వహిస్తామని అదేవిధంగా ఏలూరులోనే కాకుండా రాష్ట్రంలో ఎక్కడైనా ఏ ఒక్క సమస్య ఉన్న గాని జనసేన పార్టీ పోరాటం చేస్తేనే అది ఆ సమస్యకు పరిష్కారం అవుతుందని ప్రజల పక్షాన పోరాటం చేసే ఏకైక పార్టీ జనసేనపార్టీ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అన్నారు.